### ధరణి ఉండాలె.. తీసేయద్దు ..

ధర్మసాగర్ : కాంగ్రెస్‌కు ఓటేస్తే ధరణిని తీసేస్తరు.. కానీ, ధరణి ఉండాలె.. ఎప్పుడో కొన్న భూమలకు తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ తెల్లపేపర్ ఉంటే పట్టాదారు పాస్ బుక్కు చేసింద్రు. గిప్పుడేమో దీనిని కాంగ్రెస్ తీసి, దాని స్థానంలో భూ మాత అనే పోర్టల్‌ను తీసుకువస్తామని చెప్పడం. రైతులెవ్వరూ నమ్మరూ.. దీనిని ఉంచాలె.. ఇట్లా ఉంటేనే భూమి మంచి సౌకర్యం ఉంది. మనం ఎక్కడ ఉన్న మన భూమి మన పేరున ఉంది అని తెలుసుకునేలా ఈ ధరణి పని చేస్తుంది. అలాటప్పుడు దీనిని ఎందుకు తీసేస్తామని కాంగ్రెస్ చెబుతుంది. దీనినే ఉండనియ్యాలే. ఈ ధరణి రానప్పుడు భూమికి పట్టాలు లేక చాలా ఇబ్బందులు పడ్డాం. వచ్చిన ఈ విధానంను తీసేస్తామని చెప్పడం రైతులకు కాంగ్రెస్ భరోసా ఇస్తలేదు.



**-బండ మాధవ రెడ్డి, రైతు, ధర్మసాగర్**

### కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలే..



ధర్మసాగర్ : కాంగ్రెస్ హయాంలో రైతులకు చేసిందేమి లేదు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలు తప్పవు.. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుంది. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్‌కు తిప్పలే. ఇప్పుడు ఉన్న ప్రభుత్వమే మళ్లీ రావాలె. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో 24 గంటల కరెంటు ఇవ్వడం లేదు.. మూడు లేదా ఐదు గంటలు రైతులకు కరెంట్ ఇస్తే సరిపోతుందని ఆ పార్టీ వాళ్లే మాట్లాడినరు. ఇక్కడే అర్థం అయితాంది. వాళ్లు ఇచ్చే వాళ్లు కాదు.. మాటలు చెప్పే వాళ్లే అని.. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్‌కే మద్దతుగా ఉంటా.. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోనికి రావాలె. ఈ ప్రభుత్వంలోనే రైతులకు అన్ని సౌలత్‌లు ఉన్నయ్.

**–ఏశబోయిన మల్లేశ్ రైతు , నారాయణగిరి**





కొత్తపెల్లిలో గులాబీ జెండాలతో తాటి చెట్టు ఎక్కిన గౌడన్నలు

### గీత కార్మికుల అభిమానం..

లింగాలఘనపురం: మండలంలోని కొత్తపెల్లిలో గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కి బీఆర్ఎస్ జెండాలతో మంగళవారం తమ అభిమానం చాటుకున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కో రుతూ గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు వీధివిధినా బైక్ ర్యాలీ చేపట్టారు. కాగా, బైక్ ర్యాలీని ఆహ్వానిస్తూ గీత కార్మికులు పార్టీ జెండాలు చేత పట్టుకుని తాటి చెట్టు ఎక్కి ర్యాలీకి స్వాగంతం పలికి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగ స్రవంతీనాగరాజు, సోషల్‌మీడియా ఇన్‌చార్చి గాదెపాక విష్ణు, గీత కార్మికులు గర్వందుల సోమయ్య, యాదగిరి, శ్రీను, వీరస్వామి పాల్గొన్నారు.

# జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- **ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఓట్లను అభ్యర్థించిన కడియం కూతుళ్లు కావ్య, దివ్య, రమ్య**
- **పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు**

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబర్ 27 : నెల రోజులుగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారాలు మంగళవారంతో ముగిశాయి. నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రచారాలు పండుగలా సాగాయి. ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి, ఆయన కూతుళ్లు డాక్టర్ కడియం కావ్య, దివ్య, రమ్యకు గ్రామాల్లో ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు అ పూర్వ ఘన స్వాగతం పలికి, బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను, తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ సాధించిన ప్రగతిని, అన్ని వర్గాల ప్రజల కోసం బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గ్రామాల్లో ప్రతి రోజూ బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచా రం చేసి, ప్రజలను చైతన్య పరిచారు. గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రచారాలను చూసిన ప్రత్యర్థులు హడలిపోయి, తమకు ఓటమి తప్పదనే నిర్ణయానికి వచ్చారు. ఓటు బ్యాంకు ఉందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ తమ మ్యానిఫెస్టో ప్రజలను ఆకర్షించలేకపోయింది. బీఆర్ఎస్ ప్రచారంతో ఓటు బ్యాంకుగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఓట్లు సైతం బీఆర్ఎస్ పార్టీకి పడనున్నాయి.

**ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా : కడియం శ్రీహరి**

ఎన్నికల ప్రచారం చివరి రోజున బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మండలంలోని శివునిపల్లిలో బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. శివునిపల్లి బొడ్రాయి నుంచి రైల్వే గేటు వరకు బీఆర్ఎస్ అభిమానులతో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం చాగల్లు గ్రామంలో తన కూతుళ్లతో కలిసి రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో శివాజీ సర్కిల్ వద్ద నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ అభిమానులతో ర్యాలీగా బస్టాండ్ వరకు ర్యాలీగా ప్రచారం చేశారు. నమిలిగొండ గ్రామంలో కడియం శ్రీహరి కూతుళ్లు ఇంటింటా ప్రచారం నిర్వహించి, నిజాయితీగా పనిచేస్తూ, ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే కడియం శ్రీహరిని గెలిపించాలంటూ ప్రచారం చేశారు. శివునిపల్లి, చాగల్లు, స్టేషన్ ఘన్‌పూర్ గ్రామాల్లో జరిగిన ప్రచారాల్లో కడియం శ్రీహరి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వదించి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, ఈ నియోజకవర్గప్రజలు ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. తనను గెలిపిస్తే స్టేషన్‌ఘన్‌పూర్ మండల మొత్తానికి వచ్చే నిధులతో సమానంగా ఈ నియోజకవర్గ కేంద్రానికి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. రెవెన్యూ డివిజన్‌గా మారిన స్టేషన్ ఘన్‌పూర్‌కు పూర్తి స్థాయి లో ప్రభుత్వ కార్యాలయాలు తీసుకువస్తానని, శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ కార్యాలకు నూతన భవనాలు ఏర్పాటు చేస్తానని, సంవత్సరంలో వంద పడకల దవాఖాన నిర్మాణం చేపట్టి ఆధునిక వైద్యం ను అందుబాటులోకి తీసుకవస్తానన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ కట్టను సుందరీకరణ చేసి పర్యటక కేంద్రంగా మా ర్చడమే కాకుండా రిజర్వాయర్‌లో బోటింగ్ ఏ ర్పాటు చేస్తానన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్లును కలిపి మున్సిపాలిటీగా మార్చి ఎమ్మెల్యే రాజయ్య, పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో వందల కోట్లు నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చెందిన నియోకవర్గాల సరసన నిలబెడతానన్నారు. గృహలక్ష్మి ద్వారా అర్హులైన వారికి ఇండ్లు అం దించేందుకు 500 ఇండ్లు మంజూరు చేయిస్తానన్నారు.



శివునిపల్లిలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి



ప్రచారంలో మాట్లాడుతున్న కడియం కావ్య

**కాంగ్రెస్‌కు ఓటేసి కష్టాలు తెచ్చుకోవద్దు..**

నేను ఎంటో, నా నిజాయితీ ఏంటో, నా పనితనం ఏంటో, నా వ్యక్తిత్వం ఏంటో మీ అందరికి ముప్పై ఏండ్లుగా తెలుసు.. మీరు పెట్టిన రాజకీయ భిక్షతో ఇప్పటి వరకు రాజకీయంలో ఉంటూ మీకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నా.. ఇకపై కూడా మీసేవలోనే ఉంటా.. రేపు జరగబోయే ఎన్నికల్లో ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేశ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, నీల గట్టయ్య, రాజేశ్‌నాయక్, బూర్ల శంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చేపూరి వినోద్, సర్పంచ్‌లు తాటికొండ సురేశ్ కుమార్, పోగుల సారంగపాణి, డ్యాగల ఉప్పలస్వామి, ఉప సర్పంచ్‌లు రాంచందర్, నీల ఐలయ్య, ఎంపీటీసీలు బీ లతాశంకర్, రజాక్ యాదవ్, కనకం స్వరూప గణేశ్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, పార్శి కృష్ణారావు, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, కుంబం కుమార్, తెల్లాకుల రామకృష్ణ, పార్శి రంగారావు, మోటం ప్రభాకర్, వారణాసి రామకృష్ణ, పోశాల కృష్ణ, అశోక్, రాజు, సంపత్‌రాజ్, శంకర్, ఏసుబాబు, శ్రీను, మండల వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఫాతి కుమార్, ఉపేందర్, గ్రామ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కడియం యువసేన సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

చిల్పూరు, నవంబర్ 28 : మండలంలోని రాజవరం, చిన్నపెండ్యాల, పల్లగుట్ట, నష్కల్, వంగాలపల్లి, కృష్ణాజిగూడెం, శ్రీపతిపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం చేశారు. మంగళవారం జడ్పీ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, మండల రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ యాదగిరి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ బ్యాలెట్ పేపర్, ఈవీఎం నమూనాతో గడప గడపకూ తిరుగుతూ ఓటర్లకు కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం కావాలని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మాజీ ఎంపీపీలు వంగాల జగన్మోహన్‌రెడ్డి, పాగాల సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు మారెపల్లి తిరుమలాకృష్ణామోహన్‌రెడ్డి, ఇరూరి ప్రణితాప్రదీప్‌కుమార్, ఎంపీటీసీలు మారెపల్లి లలితాదేవిశ్యామ్‌కుమార్ రెడ్డి, తాళ్లపల్లి ఉమాసమ్మయ్య, సాదం నర్సింహులు, గ్రామ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా, ఇల్లందుల హరిబాబు, జక్కుల రాజయ్య, రత్నాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గడ్డమీది వెంకటస్వామి, తాళ్లపల్లి సమ్మయ్య, దామోదర్, రవీందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, సుదర్శన్, వెంకట్‌రెడ్డి, సంపత్, సూర్యానారయణ, రాజు, రవి పాల్గొన్నారు.



ధర్మసాగర్ : దేవునూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**ధర్మసాగర్‌లో..**

ధర్మసాగర్: కడియం శ్రీహరి గెలుపు కోసం మంగళవారం ఎన్నికల ప్రచారం.. చిరవరి రోజున మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మూడోసారి సీఎంగా కేసీఆర్ అయితే రానున్న రోజుల్లో చేపట్టబోయే సంక్షేమ పథకాలపై మరింతగా ప్రజలకు వివరించారు. కడియం శ్రీహరి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ నెల 30న నిర్వహించనున్న ఎన్నికల్లో ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొన్ని కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో సర్పంచ్‌లు చిర్ర కవిత కుమార్, శరత్, రవీందర్ యాదవ్, యాకూబు, రాజు, ఎంపీటీసీలు లక్క సునీత, శోభ, రాజయ్య యాదవ్, వనమాల, నాగయ్య, మాజీ ఎంపీటీసీలు నాగరాజు, మహేందర్, నర్సింహారెడ్డి, మేలక విజయ్, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళాలు పాల్గొన్నారు. కాగా ధర్మసాగర్, పెద్దపెండ్యాల గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.



చెల్పూరులో..


**NOTICE**

Under the instructions of my client Malyala Praveen Kumar S/o M.Veeramallaiah, R/o 11-25-56, Vasavi Colony, Warangal city & district, I am giving this notice that my client had obtained interim injunction order in I.A.No. 984/2013 in O.S.No. 751/2013 and the same is pending on the file of the Hon'ble Additional Senior Civil Judge at Hanamkonda in respect of the schedule open plot against KodakandlaBathukamma W/o. Late Narayana, in which she is Defendant No.1 and ShaikAfzal, S/o. Shaik Haji, Occ: Business, R/o. H.No. 2-4-1331, Ashok Colony, Hanamkonda in which he is the Defendant No.2..

My client reliably came to know that the Defendant No.2 ShaikAfzal is trying to alienate the schedule property to third parties while the suit is pending and while the interim injunction order is subsisting. My client hereby give wide publicity to whomsoever it may concerned that if any person purchases the schedule plot from said Defendant No.2 ShaikAfzal or from any other persons, they will be doing to so at their own risk and responsibility and my client shall not be responsible for any loss that may be sustained by such purchaser.

**SCHEDULE OF PROPERTY**

Open plot partly constructed basement upto 1 feet above the ground level the total extent is Ac. 0.2.35 guntas or equivalent to 281.22 sq.yards (or 235.10 sq.meters) out of Sy.No. 170/B of Shayampet (v), the plot is situated inside Hunter Road, Hanamkonda Mandal and district within the Registration district of Warangal, sub-district of S.R.O., Warangal (Urban) within the boundarieof EAST: Land of VelpulaBuchaiah, WEST: 30'-00" wide road. NORTH: Open plot of AlladiAppaRao, and SOUTH: Open plot of NangunuriSampath Kumar.

Sd./- **J.JEEVARATHNAM,**
**MOHD. AKBAR JANI,&MOHD.FAKRUDDIN,**
Advocates,Mandi Bazar, Warangal.,
Cell: 9885 4114 866.